ong-5_ong-5.qxd 2/20/2026 11:46 PM Page 1



## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### : ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, ప్రకాశం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధుల్లో పోలీసు అధికారులు మరియు సిబ్బంది వాహనదారులకు రోడ్డు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. వాహనదారులు ట్రాక్టర్ల డోర్లు బయటికి తీసి వాటిపై కూలీలను కూర్చోబెట్టుకొని రహదారులపై ప్రయాణించడం వలన ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, పగలు, రాత్రి సమయాల్లో కర్రలతో నిండిన ట్రాక్టర్లు రహదారులపై వెడల్పుగా ప్రయాణించడం వల్ల ఇతర వాహనదారులకు అవగాహన లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపరాదు. ట్రాఫిక్ మరియు రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు కోరారు.

## ఒంగోలులో పియంజె జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం

*- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే సతీమణి దామచర్ల నాగ సత్యలత*

*- సందడి చేసిన మరో అతిథి బిగ్ బాస్ ఫేమ్ తనూజ*



**ఒంగోలు, ప్రభాతవార్త**

దక్షిణ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన ఆభరణాల బ్రాండ్ గా ప్రసిద్ధి చెందిన శిలీరి జ్యువెల్స్ తమ విస్తరణలో భాగంగా శుక్రవారం ఒంగోలులో నూతన షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. గుంటూరు రోడ్‌లోని అద్దంకి బస్టాండ్ సమీపంలో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన కొత్త స్టోర్ ఈ ప్రాంతంలోని వినియోగదారులకు పెద్ద రిటైల్ సెంటర్ గా, ఆభరణాల షాపింగ్ కు హాట్ స్పాట్ మారింది. ఒంగోలు షోరూమ్‌లో ఆధునిక, సాంప్రదాయ అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన వేడుక ఉంగరాలు, మంగళసూత్రాలు, సిగ్నేచర్ డిజైన్‌లతో పాటు విస్తృత శ్రేణి బంగారం, వజ్రాలు, పోల్కీ, పురాతన డిజైన్స్, టెంపుల్ డిజైన్స్, పెళ్లి కి అనువైన తేలికపాటి ఆభరణాల సేకరణలు ఉన్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిగ్ బాస్ ఫేమ్ తనుజ, ముఖ్య అతిథి దామచర్ల నాగ సత్యలత



పియంజె ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, పియంజె జ్యువెల్స్ రాష్ట్ర అధిపతి హైదర్ అలీ, క్లస్టర్ మేనేజర్ కందుకూరి అరవింద్ కుమార్, ఒంగోలు స్టోర్ మేనేజర్ రూప్ కుమార్, సేల్స్ మేనేజర్ వెంకట సురేష్ తో పాటు శిలీరి జ్యువెల్స్ ప్రియ కస్టమర్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ ఫేం తనుజ తన ఉత్సాహాన్ని పంచుకుంటూ పియంజె జ్యువెల్స్ సమకాలీన చక్కదనంతో సంప్రదాయాన్ని అందంగా మిళితం చేస్తుంది. కొత్త స్టోర్ వైవిధ్యమైన ఆభరణాలు, సంక్లిష్టమైన హస్తకళను చూడటం నిజంగా ఆశ్చర్యంగా ఉంది. ఈ గ్రాండ్ వేడుకలో భాగం కావడం నాకు గౌరవంగా ఉంది. జ్యువెల్స్ రాష్ట్ర అధిపతి హైదర్ అలీ మాట్లాడుతూ మా బ్రాండ్ విస్తరణలో భాగంగా ఒంగోలు స్టోర్ ప్రారంభం కావడం మా కస్టమర్లకు మంచి క్యూరేటెడ్ ఆభరణాల అనుభవాన్ని అందించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఒంగోలు ఎల్లప్పుడూ మాకు ముఖ్యమైన మార్కెట్ ఈ షోరూమ్ సంవత్సరాలుగా ఇక్కడ మేము అందుకున్న నమ్మకం, ప్రేమకు నిదర్శనం అని అన్నారు. ఒంగోలు మరియు చుట్టుపక్కల ఉన్న కుటుంబాలను కలకాలం మన్నికనిచ్చే డిజైన్లతో జీవితంలోని అత్యంత విలువైన వేడుకలను జరుపుకోవడానికి ఆహ్వానిస్తోందన్నారు.

## ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి ఢీ కున్న మరో లారీ



**ఉలవపాడు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న లారీని వెనకనుంచి మరో లారీ ఢీకొనడంతో వెనక లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చీమకుర్తి నుంచి కృష్ణపట్నం పోర్టుకు వెళుతున్న గ్రానైట్ లారీని గూడూరు వైపు వెళ్తున్న మరో లారీ చాగొల్లు వద్ద ఢీకొంది దీంతో వెనక లారీ డ్రైవర్ విజయవాడకు చెందిన సత్యనారాయణ లారీలోనే ఇరుక్కుపోయాడు. ఇది గమనించిన లారీ డ్రైవర్లు హైవే పోలీసులు అంబులెన్స్ సిబ్బంది క్యాబిన్ లో ఇరుక్కున్న డ్రైవర్ను బయటికి తీసి 108 వాహనంలో కావాలి ఆస్పత్రికి తరలించారు. ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పంట నమోదు చేసుకోవాలి: వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి



**జె. పంగులూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

మండలంలోని చందలూరు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని శుక్రవారం వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మీ రైతు సేవా కేంద్ర పరిధిలో 202526 ఈ రభి కాలంలో సాగుచేసిన అన్ని రకాల పంటలు పంట నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని త్వరితిగతిన రైతులందరూ నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు కార్యక్రమం ఈనెల 25 తారీకుతో ముగియ నున్నదని పంటలు సాగు చేసి ఇంకా ఎవరైనా రైతులు పంటలు నమోదు చేయించుకొనకపోతే వెంటనే నమోదు చేయించుకోవాలన్నారు. దీనివలన త్వరలో ప్రారంభమయ్యే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో శనగలు మద్దతు ధరకు అమ్ముకొనుటకు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకుని ఉండాలని, లేనియెడల కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొనుటకు అవకాశం ఉండదన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు సద్వియోగపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి



**జె. పంగులూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

మండలంలోని కొండమూరు గ్రామంలో ఆలపాటి వెంకటరామయ్య కుమారుడు వివాహం సందర్భంగా హాజరై నూతన వధూవరులు శ్రీకాంత్, భవిత లను శుక్రవారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కుక్క పల్లి పద్మ ఏడుకొండలు, జె. వి పాలెం సొసైటీ అధ్యక్షులు అల్లం నేని స్వాములు, ముప్పవరం తెలుగుదేశం పార్టీ నాయకులు గరిమిడి జగన్ మోహన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**కొండపి, ప్రభాతవార్త**

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కొండేపి లోని అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు కొండపిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అగ్నిమాపక శాఖ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూఅగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత కలిగి ఉండటం ఎంతైనా అవసరమన్నారు అగ్ని ప్రమాదాల సమయంలో భయపడకుండా అప్రమత్తతో ప్రాణ ఆస్తి నష్టాలను నివారించుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థినీలకు మాక్ డ్రిల్ నిర్వహించి ఏ విధంగా ప్రమాదాల సమయంలో బయటపడవచ్చును ఏ విధంగా మంటలను ఆర్పవచ్చును వివరించారు. కార్యక్రమంలో గురుకుల, పాఠశాల సిబ్బంది, ఫైర్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.



ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## ఏపిపిగా కె.విజయలక్ష్మీ నియామకం



**మార్కాపురం, ప్రభాతవార్త**

6వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)గా కరణం విజయలక్ష్మీ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జి. విజయ్‌కుమార్ నుండి ఆమెకు గురువారం అధికారికంగా ఉత్తర్వులు అందాయి. ఈమె ఈ పదవిలో మూడు సంవత్సరాల పాటు కొనసాగుతారు. ఈమె 2007వ సంవత్సరంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా ఎంపికయ్యారు. అయితే అనివార్య కారణాల వల్ల జడ్జిగా బాధ్యతలు చేపట్ట లేదు. శతాబ్ద కాలం చరిత్ర కలిగిన మార్కాపురం కోర్టులో ఒక మహిళ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపిపి)గా ప్రప్రథమంగా నియమితులు కావడం విశేషం. ఈమె భర్త కె. శ్రీనివాస చౌదరి సీనియర్ న్యాయవాదిగాను, గతంలో బార్ అసోసియేషన్ కు అధ్యక్షులుగాను బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో వీరిద్దరూ ఈ ప్రాంత ప్రజలకు బాగా సుపరిచితులు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ తనకు ఏపిపి రావడానికి సహకరించిన న్యాయమూర్తులకు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు న్యాయ వాదులు ఆమెను కలసి అభినందనలు తెలిపారు.

### ప్రైవేటుకు ధీటుగా

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

*- తల్లికి వందనం కోసమే*

*రూ.10,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం*

*- ఇంధన శాఖ*

*మంత్రి గొట్టిపాటి రవికుమార్*











**బల్లికురవ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

అక్షరం ద్వారానే అభివృద్ధి సాధ్యమని గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలతో నిరూపిస్తున్నారని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో 208 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు మహా కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం మరింతగా సహకారం అందజేస్తుంద న్నారు. అక్షరాలతో అత్యున్నత స్థానాలు అందుకునేలాగా, తీర్చిదిద్ది ఆయా కుటుంబాల ఆర్థిక ప్రగతికి తమ వంతు సహకారం అంద జేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతోనూ, తల్లిదండ్రులలోనూ మమేకమవుతూ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంటి నుంచి పాఠశాలలకు నడిచి వచ్చే ఇబ్బందిని తప్పించి, ఆ సమయాన్ని విద్యపై దృష్టి సారించే విధంగా ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గ పరిధిలో పాఠశాల విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా ఇప్పటి వరకు 7 వేలకు పైగా సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రైవేటు విద్యా సంస్థలకుధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన కొనసాగుతున్నట్లు వివరించారు. ఒక్కొక్కటి రూ.1.30 లక్షల విలువైన ట్రై సైకిళ్లను కూడా 135 మందికి అందించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మరో 4000 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులకు దశల వారీగా సైకిళ్లను అందిస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ ఐద్యను బలోపేతం చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గతంలో ఒక్కో టీచర్ ఐదు తరగతులు చెప్పే వారని, ఇప్పుడు ప్రతి క్లాస్‌కు ఒక టీచర్ ఉన్నారని తెలిపారు. అదే విధంగా అర్హులైన విద్యార్థులు అందరికి, కుటుంబంలో ఎంత మంది ఉన్నా.. ఒక్కొక్కరికి రూ.15000 తల్లికి వందనం అందజేస్తున్నామన్నారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం విద్యార్థుల కోసమే రూ.10,000 కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఒక్కో ఇంట్లో ఇద్దరు విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి, ఒక్కరికే సహాయం చేశారని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తల్లిదండ్రులకు గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం షూలు, యూనిఫాంలు ఇచ్చారని, పాఠ్యపుస్తకాలపై బొమ్మలు వేసుకున్నారని ఆయన గత పాలనను గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో నాణ్యమైనవి ఇవ్వడంతో పాటు ప్రతి విద్యా సంవత్సర ఆరంభానికి పుస్తకాలు కూడా అందిస్తున్నామన్నారు.

**పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్:**

సైకిళ్ల పంపిణీ అనంతరం నారాయణ స్కూల్ వారు అందించిన పదో తరగతి స్టడీ మెటీరియల్‌ను అద్దంకి నియోజకవర్గ పదో తరగతి విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గం పరిధిలో పదో తరగతి చదివే 2000 మందికి కూడా ఈ స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. విద్యార్థులు అందరూ చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పీ 4 పథకం స్ఫూర్తిగా అవకాశం ఉన్న అందరూ సమాజానికి ఎంతో కొంత చేయాలన్నారు. అసిస్ట్, సేయిల్, నెట్ కాప్, స్వచ్ఛంద సంస్థలతో పాటు తన విజ్ఞప్తి మేరకు చాలా మంది దాతలు సైకిళ్ల పంపిణీలో భాగస్వాములు అయ్యారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తాను కూడా కొన్ని మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు సొంత ఖర్చుతో సైకిళ్లను అందించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దేవినేని శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జి మలినిడి గోవిందరావు, తహసీల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, యువనేత చిడిపోతు నరేంద్ర, మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు, డీసీ ఉపాధ్యక్షులు కోయ పేరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య, సీఐ కాకుమాను వెంకట్రావు, ఎస్సై వై.నాగరాజు, అమర్నేని వినోద్, అమర్నేని అంజనాదేవి, వివిధ గ్రామాల పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**ఉలవపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**





మండలంలోని భీమవరం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పరిశీలించారు. స్థానిక రైతులను రీ సర్వే గురించి విచారించడం జరిగింది. ఈ సందర్భంగా రీ సర్వే పారదర్శకంగా వివాద రహితంగా నిర్వహించాలని సర్వే మరియు రెవెన్యూ అధికారులకు సూచించారు. అనంతరం భీమవరం 3వ అంగన్వాడీ కేంద్రమును పరిశీలించి పరిశుభ్రత పాటించవలసినదిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ ఉలవపాడు తాసిల్దార్ శ్రీనివాసులు, సర్వే మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజంలో పౌరులందరూ సమానమే: న్యాయమూర్తి

**ఒంగోలు, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగం ప్రకారం సమాజంలో పౌరులందరూ సమానమేనని ప్రతి ఒక్క పౌరుడు ప్రాథమిక హక్కుల గురించి మరియు వాళ్ల నెరవేర్చవలసిన ప్రాథమిక విధుల గురించి అవగాహన కలిగి ఉండాలని ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఒంగోలు పట్టణంలోని డి. ఆర్. ఎం. మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి పాల్గొని ప్రసంగిస్తూ 14 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క బాల బాలికలు నిర్బంధంగా నైనా చదువుకోవాలని ప్రభుత్వాలు కల్పించే ఉచిత విద్య, వసతి గృహాలు సదుపాయం మరియు భోజన వసతులను అందుకొని సమాజంలో అన్ని వర్గాల ప్రజల యొక్క విద్యార్థిని విద్యార్థులు చదువు కొనసాగించాలని న్యాయమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వనైల్ జస్టిస్ లీగల్ అడ్వైజర్ రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి లింగ బేధం తో సంబంధం లేకుండా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు మండల విద్యాశాఖ అధికారి పి సరస్వతి మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు





## ఒంగోలుకు సాగర్ జలాలు..

### - వేసవి చెరువుల్లో 47 శాతం నిల్వలు



**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రానున్న వేసవిలో ఒంగోలు నగర ప్రజలకు ఇబ్బంది రాకుండా చెరువులు నింపే కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కలెక్టర్ రాజాబాబు వేసవి చెరువులు నింపడానికి నీరు విడుదల చేయాలని ఎన్ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఆ మేరకు గురువారం రామతీర్థం జలాశయం నుంచి వస్తున్న నీటిని చెరువులకు మళ్లించారు. కొన్ని రోజులుగా సాగర్ నీరు వస్తున్నప్పటికీ రైతుల అవసరాలకు వినియోగిస్తున్నారు. వారాబందీ పద్ధతిలో పొలాలకు, వేసవి చెరువులకు సరఫరా చేయనున్నారు. నగర కమిషనర్ కె. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య, ట్యాప్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఏఈలు ఈతముక్కల మేజర్ వద్ద కాలువ ప్రవాహాన్ని పరిశీలించారు. మార్గమధ్యంలో ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు పహారా ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం ఒకటో వేసవి చెరువులో 1,900 మిలియన్ లీటర్లకు 1157 మిలియన్ లీటర్లు, రెండో వేసవి చెరువులో 3,500 ఎంఎల్కు 1,585 ఎంఎల్ నీటి నిల్వలున్నాయి. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నింపితే జూన్ వరకు తాగునీటికి ఇబ్బంది ఉండదని అంచనా వేశారు. రెండు చెరువులు నిండే వరకు సాగర్ నీరు వస్తుందని అధికారులు చెబుతున్నారు. గతంలో సాగర్ నీటితోపాటు గుండ్లకమ్మ జలాశయం నుంచి నగరానికి రా వాటర్ తీసుకునేవారు. జలాశయంలో నీరు రంగు మారి వాసన వస్తుందని ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో తాత్కాలికంగా సరఫరా నిలిపివేశారు. గతేడాది జూన్ నుంచి కేవలం సాగర్ నీరు మాత్రమే ప్రజలకు సరఫరా చేస్తున్నారు. భవిష్యత్తులో గుండ్లకమ్మ నీరు అవసరం అవుతుందని భావించి నీటి పరీక్షలు చేయించేందుకు ఇటీవల నమూనాలను విజయవాడలోని ప్రభుత్వ ప్రయోగశాలకు పంపారు. నీటి వాడకం వల్ల ఇబ్బంది లేదని నివేదిక వస్తే ఆ నీటిని కూడా తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నారు.

## గుడి అభివృద్ధి పనులు ప్రారంభం



**చీమకుర్తి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

చీమకుర్తి ఎస్టీ కాలనీ ప్రాంగణంలో పోలేరమ్మ గుడి కి బోర్ మరియు గుడి అభివృద్ధి పనులు కు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు చీమకుర్తి టౌన్ టిడిపిఅధ్యక్షులు ముప్పూరి చలమయ్య, వాణిజ్య విభాగ అధ్యక్షుడు శిద్దా సుధాకర్, సొసైటీ చైర్మన్ పూనాటి వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, 11 వార్డ్ కౌన్సిలర్ గోరంట్ల రామకృష్ణ, ఎక్స్ వైస్ చైర్మన్ చీమకుర్తి కందిమల్ల గంగాధర్ రావు, కట్టా రమణయ్య టిడిపి ఎస్టీసెల్ అధ్యక్షుడు ఏకలవ్య యూత్ అధ్యక్షుడు పాలపర్తి శ్రీకాంత్ పోలేరమ్మ తల్లి టెంపుల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కట్టా యానాదమ్మ, ఉపాధ్యక్షులు పేరం నాగయ్య కమిటీ సభ్యులు మరియు పేరం తిరుమల కట్టా అంజయ్య దేవరకొండ ఏడుకొండలు దేవరకొండ వెంకటేశ్వర్లు దేవరకొండ నాగేశ్వరరావు తదితరులు

# మున్సిపల్ పన్ను బకాయి దారులపై కేసులకు రంగం సిద్ధం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

దీర్ఘకాలంగా ఇంటి పన్నులు చెల్లించని మొండి బకాయిలు రాబట్టడానికి ఒంగోలు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. కొన్ని అసెస్మెంట్ నంబర్లు (ఆస్తులు) కోర్టుపరమైన వివాదంలో ఉండడంతో వసూలుకు కష్టతరంగా మారింది. దీంతో అలాంటి వారి జాబితాను తయారు చేసి లోక్‌అదాలత్లో కేసులు నమోదు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇటీవల కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పన్ను వసూలుపై సమీక్ష జరిపినప్పుడు రూ.5 లక్షలు నుంచి రూ.కోటిపైగా చెల్లించాల్సిన వారి జాబితాను వెలికితీశారు. నగరంలో మూసివేసిన ఓ ఇంజినీరింగ్ కళాశాల నుంచి రూ.3 కోట్లకుపైగా బకాయిలున్నట్లు గుర్తించారు. మూసేసిన ఓ లాడ్జి, రెస్టారెంట్, ఒక మాల్ నుంచి రూ.కోటి వరకు బకాయి వసూలు కావాల్సి ఉంది. మరికొన్ని అసెస్మెంట్లుకు సంబంధించి ఏళ్లతరబడి పన్నులు జమ కావడంలేదు. అలాంటి వారికి లోక్ అదాలత్లో పరిష్కరించుకునేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మార్చి ఆఖరులోగా





నూరు శాతం పన్నులు వసూలు చేయాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ఆదేశాలిచ్చారు. నగరంలో పాత బకాయిలతో కలిపి రూ.53.36 కోట్లు వసూలు కావాల్సి ఉండగా, ఈ ఏడాది ఇప్పటివరకు 27.51 కోట్లు వసూలు చేశారు. మొత్తం 65,183 అసెస్మెంట్లకు సంబంధించి వార్షిక డిమాండు రూ.39.35 కోట్లు కాగా, మిగిలినవి పాత బకాయిలు. 280 ప్రభుత్వ భవనాల నుంచి రూ.15.15 కోట్లు రావాల్సి ఉంది. బకాయిదారులందరికీ తాజా రెడ్ నోటీసులు జారీ చేశారు. కొన్ని ఇళ్లకు కుళాయి కనెక్షన్లు నిలిపివేశారు. మొండి బకాయిదారుల పేర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. పన్ను వసూలు లక్ష్యాలకు దూరంగా ఉన్న 32 మంది సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు కమిషనర్ కె. వెంకటేశ్వరరావు సంజాయిషీ నోటీసులిచ్చారు. తమ పరిధిలో వసూలు చేయాల్సిన దానిలో 30 శాతంలోపు ఉన్నవారికి తాఖీదులిచ్చారు. సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించడానికి కార్యాలయంలో కౌంటరు తెరచి ఉంచాలని ఆదేశాలిచ్చారు. పురమిత్ర యాప్ ద్వారా ఎక్కడ నుంచైనా పన్ను చెల్లించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కదిరి బాబురావు రూ.1,01,116 విరాళం



**సీఎస్‌పురం,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుని కనిగిరి అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు శుక్రవారం శీలంవారిపల్లి గ్రామంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్‌లో నూతనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తమ వంతు సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు అంబేద్కర్ విగ్రహానికి రూ.10,01,116 రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కదిరి బాబురావుకి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### మెదడులో క్యాన్సర్ గడ్డతో బాధపడుతున్న తొమ్మిది సంవత్సరాల పాపకు

## చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఆపన్న హస్తం






**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేద కుటుంబానికి చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీలు కలిసి ఆపన్నహస్తం అందించారు. యర్రగొండపాలెం పట్టణానికి చెందిన దర్జీ వృత్తి చేసుకునే ఎంవీ నారాయణ కుమార్తె నాల్గువ తరగతి చదువుకునే చిన్నారి గోపిక పూర్ణిమకు ఆరోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. మెదడులో గడ్డ ఏర్పడి గడ్డ తొలగించడానికి రేడియేషన్ చేయాల్సి రావడంతో టైలరింగ్ మీద వైద్యం చేయించడం కష్టంగా మారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రస్తుతం ఆ చిన్నారి ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స పొందుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు, యాజమాన్యం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సహృదయంతో స్పందించి వెంటనే అందరి సహకారంతో రూ.30వేలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పట్టణంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులు ద్వారా పాప తండ్రి నారాయణకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తమ వయసు ఉన్న చిన్నారి పూర్ణిమ జబ్బు తెలుసుకుని ఈ చిన్నారులు స్పందించి తాము దాచుకున్న డబ్బును అందించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ముఖ్యంగా ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, పిల్లలలో ధాన గుణం స్ఫూర్తి రగిలించిన పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.లక్ష్మీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీమణి పుష్పలత, సీఆర్పీ కోటి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంద్రధనస్సు పేరిట కూటమి ప్రభుత్వం ప్రకటించిన 7 వరాలను అమలు పరచాలి



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న వికలాంగుల పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి నూతన పెన్షన్లను మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం వికలాంగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ నూతన పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ కూటమి ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో ఆప్షన్ అందుబాటులోకి తేవాలని కోరారు. ఇంద్రధనుస్సు పేరిట వికలాంగులకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన 7 వరాలను తక్షణమే అమలు చేయాలని కోరారు. బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఒక్కొక్క నియోజకవర్గానికి 30 మోటారైజ్డ్ స్కూటీలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 1095 జీఓ ప్రకారం వికలాంగులకు అసైన్డ్ పొలం, ఇంటి స్థలం తప్పనిసరిగా పంచాలని, 2016 వికలాంగుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని, వికలాంగులకు ప్రతి గ్రామ పంచాయతీలో పక్కా గృహాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, వీహెచ్‌పీఎస్ నాయకులు మన్నెం ప్రభాకర్, ఆవుల శ్రీను, షేక్ నాసర్ వలి, షేక్ సైదావలి, తెల్లమేకల నారాయణ రాజు యాదవ్, బి.గోపి తదితరులు పాల్గొన్నారు.

### దత్తత విద్యార్థినికి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించిన మండల విద్యాశాఖాధికారి



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

యర్రగొండపాలెంలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న తేజస్విని, హర్షిణి, శివరంజనిబాయి లను మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు దత్తత తీసుకుని, అన్ని విధాలుగా ఆదుకుంటున్న విషయం తెలిసిందే. అనాధలైన ఈ ముగ్గురు విద్యార్థినులకు తల్లిదండ్రులు లేకపోవడం వల్ల తల్లిదండ్రుల ప్రేమాభిమానాలకు వారు నోచుకోకపోవడం విచారకరం. ఆ ముగ్గురు బాలికలలో నేడు తేజస్విని పుట్టిన రోజు కావడంతో ఆ వేడుకలను కేజీబీవీ పాఠశాలలో ఘనంగా జరిగాయి. తేజస్విని పుట్టిన రోజు వేడుకలను ఎంఈఓ దగ్గరుండి నిర్వహించారు. ఆ చిన్నారికి కొత్త దుస్తులు అందజేసి, కేక్ కట్ చేయించి, ఆశీర్వదించారు. తోటి విద్యార్థినులందరికి స్వీట్లు పంచి ఆనందాన్ని పంచారు. గత సంవత్సరం నుండి ఈ ముగ్గురు విద్యార్థినులను దత్తత తీసుకున్న ఎంఈఓ వారికి సహకరిస్తూ మానసిక ధైర్యం నింపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ సార్ మాకు అధికారిగా కాకుండా మా కుటుంబ సభ్యుడిగా మారారని ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు క్యాండిల్ లైట్స్ వెలిగించి తేజస్వినికి పుట్టిన రోజు శుభాకాంక్షలను అందజేశారు. ఈ వేడుకకు క్యాండిల్ లైట్స్ పట్టుకొని విద్యార్థినీలు అందరూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఎంఈఓ పి.ఆంజనేయులుతో పాటు టీచర్స్ సునందా, జ్యోతి ఫ్లారెన్స్ సక్కుబాయి స్వాతి, మేరి సుజాత, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడు రాకతో ఉరుకులు పరుగులు తీస్తున్న వెలుగొండ ప్రాజెక్టు పనులు

### - ప్రాజెక్టు పనులు చూసిన రైతుల మోములో చిరునవ్వులు

### - ఈ ఏడాది చివరికి ప్రారంభోత్సవం జరుగుతుందనే ఆశలు





**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ప్రకాశం నెల్లూరు కడప జిల్లాల ప్రజలకు ఎంతో కాలంగా ఎదురు చూపులు కలిగిచిన వెలుగొండ ప్రాజెక్టు పనులు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేగం పుంజుకున్నాయి. ఇంకో అడుగు ముందుకేసి చూస్తే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తరచూ వెలుగొండ సందర్శిస్తూ పనులు పర్యవేక్షిస్తూ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టు సంస్థతో సమీక్షలు జరుపుతూ చర్యలు తీసుకుంటుండడంతో ఎప్పటి కప్పుడు పనులు వేగవంతంగా సాగుతున్నాయి. మొంథా తుఫాన్‌తో అతలాకుతలమైన ఫీడర్ కెనాల్ తూట్లు తూట్లు పడింది. ఆ తూట్లను పూడ్చి సిమెంట్ కాంక్రీట్‌తో ఫీడర్ కాలువకు ఇరువైపులా సిమెంట్ కాంక్రీట్‌తో 256 కోట్లతో శాశ్వతమైన గట్టితనం పనులు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు స్పష్టమైన గడువులు విధించడంతో పనులు ఉరుకులు పరుగులు తీస్తున్నాయి. ముఖ్యమంత్రి ఈనెల 25న వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. దీంతో పనులు మరింత వేగం అయ్యాయి. దశాబ్దాలుగా సాగుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు లక్షలాది మందికి తాగునీరు అందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మార్కాపురం జిల్లా పనులు వెలుగొండ ప్రాజెక్టును చంద్రబాబునాయుడు త్వరగా పూర్తి చేస్తారని నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు వేగవంతం కావడంతో రైతుల మోములో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం ఈ ఏడాది చివరి నాటికి వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రాజెక్టు పూర్తి అయితే తాగునీరు సాగునీరు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. మరో వైపు నిర్ణయించిన గడువులోపు పనులు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించినట్లు సమాచారం. దీంతో వెలుగొండ ప్రాజెక్టు ఈ ఏడాది చివరి నాటికి పూర్తవుతుందన్న ఆశలు ప్రజల్లో మరింత పెరిగాయి.

# జాబ్ మేళాకు విశేషస్పందన

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ







**దర్శి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

దర్శిపట్టణంలోని శ్రీపొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటిలక్ష్మీ పాల్గొని నిరుద్యోగ యువతను ఉద్దేశించి ప్రసంగించారు. వారితో పాటు పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.పెద్దిరాజు, ప్రకాశం జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి జే.రవికుమార్ తదితరులు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం ఎంత కష్టపడుతున్నారో మనం చూస్తున్నాం. అదే స్ఫూర్తితో నేను దర్శి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నాను. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము, ఇచ్చిన హామీని నెరవేర్చుట కోసం ఈ రోజు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీలో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయటం జరిగింది. దర్శి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 4 జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలియజేశారు. ఈ ఉద్యోగ మేళాకు నిరుద్యోగ యువత నుండి భారీ స్పందన వచ్చింది. దర్శి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి భారీగా హాజరైన నిరుద్యోగ యువత. ఈ సందర్భంగా జాబ్ మేళా కు ముఖ్య అతిధిగా విచ్చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని పొట్టి శ్రీరాములు డిగ్రీ కాలేజీ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్న తదితరులు ఉన్నారు.

## పరీక్షా మెటీరియల్ అందజేత



**దర్శి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

శివరాజ్‌నగర్‌లోని కస్తూరిబాయి కళాశాల నందు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న 55 మంది విద్యార్థినులకు దర్శి మానవతా సేవా సంస్థ ద్వారా ఎగ్జామ్ మెటీరియల్ అందించడమైంది. ఈ కార్యక్రమంలో చైర్మన్ దేవత వరప్రసాద్, అధ్యక్షులు చీదెళ్ల బసవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాస్‌రెడ్డి, కన్వీనర్ ధనిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోశాధికారి చింతా తిరుపతిరెడ్డి, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, డైరక్టర్లు సంగు ఏడుకొండలు, సీహెచ్ రోశారావు, ఎం.బ్రహ్మారెడ్డి, ఎస్ఎన్‌సీహెచ్ సుబ్బారావు, డి.నాగరాజు, ఆర్.నారాయణ పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



**దర్శి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

దర్శిలోని శ్రీషిర్డీసాయిబాబా వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాళ్లూరు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అవిసన వెంకటశివారెడ్డి వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు శివలక్ష్మీ, వినోద్‌కుమార్‌రెడ్డి, సాయి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో చేతిపంపు ప్రారంభం



**ముండ్లమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ముండ్లమూరు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం చేతిపంపుని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షుడు కంచుమాటి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన





**దర్శి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, శ్రీ పొట్టిశ్రీరాములు డిగ్రీ కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో దర్శి నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన బీఎన్ఎస్ సొల్యూషన్స్, ఎల్అండ్‌టీ, ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్స్, మాస్టర్ మైండ్స్, యాక్సిస్ బ్యాంక్, మొదలైన ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపనీలకు 276 మంది హాజరు కాగా వారిలో 78మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి రవితేజ యాదవ్ తెలియజేశారు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళాలను, శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువతఅందరూ వారి వారి విద్యార్హత, వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు, టౌన్ ప్రెసిడెంట్ చిన్న, కళాశాల డైరెక్టర్ డాక్టర్ పెద్దిరాజు, జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, బీగాల కోఆర్డినేటర్ గోపికృష్ణ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట పొలాలు పరిశీలన



**ముండ్లమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలో పసుపుగల్లు గ్రామంలో వేముల మండల వ్యవసాయాధికారి తిరుమలరావు ఈ పంట వేసిన మొక్కజొన్న పొలాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏవో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల రైతులు వేసిన ప్రతి పంటలను పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ పంట నమోదుకు ఆఖరి తేదీ 25-02-2026 ఈ పంట నమోదు ఉన్న రైతులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలకు అర్హులవుతారని చెప్పారు. రైతులందరూ రైతు నమోదు సంఖ్య కలిగి ఉండాలని రైతు రిజిస్ట్రేషన్ ఐడీ ఉంటేనే పీఎం కిసాన్ పథకం కి అర్హులవుతారని తెలిపారు. అదే విధంగా ప్రతి రైతు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకురాలు సువర్చల పాల్గొన్నారు.

## వేముల గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు



**ముండ్లమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని వేముల గ్రామంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో, వేముల గ్రామ పంచాయతీ సర్పంచ్ గజ్జల ఆదెమ్మ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ రామాంజనేయులు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత మెడికల్ క్యాంపుకి సుమారు వందల మంది వరకు హాజరయ్యారు. ఈ రెండు వందల మందికి ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ వారు, సర్పంచ్ గజ్జల ఆదెమ్మ ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాదిరెడ్డి కాశిరెడ్డి, సూర శేషిరెడ్డి, అన్నెం పాపిరెడ్డి, అన్నెం వెంకటరెడ్డి, గుంటూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తం - మాచవరం డా॥రాకేష్



**కందుకూరు ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాచవరం పీహెచ్‌సీ డాక్టర్ సిహెచ్ రాకేష్‌కుమార్ ప్రజలకు సూచించారు. ఫిబ్రవరి మాసంలో వాతావరణంలో చలి మరియు వేసవిల మద్య మార్పులు జరగనున్న నేపద్యంలో రోగనిరోక శక్తి తగ్గే అవకాశం ఉందన్నారు. దీంతో జలుబు, దగ్గు జ్వరం తదితర ఇన్‌ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని డా॥ రాకేష్ తెలిపారు. ఇందుకు ప్రజలు విటమిన్ సి,ఏ మరియు ఐరన్ అధికంగా ఉండే సహజ ఆహారాలు తీసుకోవాలని ఆయన సూచించారు. గురువారం ఆయన వార్తప్రతినిధితో తన చాంబర్‌లో మాట్లాడుతూ 24గంటలు పనిచేసే ఈ పీహెచ్‌సీలో ఆధునిక లాబ్ పరికరాలు ఉన్నాయన్నారు. సుశిక్షితులైన పర్యవేక్షణ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆరోగ్యపరీక్షలకు సంబందించిన అనేక రకాల వ్యాదినిర్ధారితకు అనువైన వసతులున్నాయని తెలిపారు. ప్రసూతిసేవలు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### డాక్టర్ కొరత :

కందుకూరు డివిజన్‌లోని చాలా పీహెచ్‌సీల్లో ఇద్దరు, ముగ్గురు డాక్టర్లు ఉన్నారు. కానీ ఇక్కడ మాత్రం కేవలం ఒకరే ఉన్నారు. రోజుకు సుమారు 60 నుంచి70 దాకా ఓపీ వస్తుంది. వీరికి వైద్యసేవలు అందించాలి. అదేవిధంగాక్షేత్రస్థాయిలో ప్రభుత్వం అమలుచేస్తున్న ఆరోగ్యకార్యక్రమాలు పర్యవేక్షించాల్సి ఉంది. ఇందుకోసం ప్రభుత్వమే ఒక్కో పీహెచ్‌సీకి ఇద్దరు డాక్టర్లును నియమిస్తారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ బదిలీకావడంతో ఓపీతోపాటు క్షేత్రస్థాయి పర్యవేక్షణ డాక్టరుకు ఇబ్బందిగానూ ప్రజలకు అసౌకర్యంగానూ ఉంది. దాదాపు 40వేల జనాబా అవసరాల మేరకు ఈ ఆరోగ్యకేంద్రాన్ని 2013లో ఏర్పాటుచేశారు. అన్ని వసతులు ఉన్నప్పటికిని డాక్టరు లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉందని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాసరావుతోపాటు పలువురు సిబ్బంది ఉన్నారు.

## అన్నాక్యాంటీన్‌లో సౌజన్య జన్మదిన వేడుకలు



**కందుకూరు ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదినవేడుకలను పలువురు శుకృవారం పట్టణంలోని అన్నాక్యాంటీన్‌లో నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. అన్న క్యాంటీన్లో ఉదయం పూట పేదలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సౌజన్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మహిళానేతలు ముచ్చు రాజ్యలక్ష్మి, కల్లూరు శైలజ, గుర్రం రాజ్యలక్ష్మి తదితరులు ఆకాంక్షించారు. మరెన్నో పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, అన్న క్యాంటీన్ చైర్మన్ ఉన్నం కొండలరావు, నియోజకవర్గం పట్టణ మహిళాఅధ్యక్షులు కల్లూరి శైలజ, ముచ్చు రాజ్యలక్ష్మి, పార్టీ నేతలు చిలకపాటి మధు, షేక్ రఫీ, చదలవాడ కొండయ్య, వడ్డేళ్ళ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన ఇంటూరి దంపతులు



**కందుకూరు ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

రాష్ట్రమంత్రివర్యులు నారా లోకేష్‌ను స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆయన సతీమణి సౌజన్యతో కలిసి పుష్పగుచ్చం అందించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా లోకేష్ గురువారం రాత్రి తన నివాసం ఉండవల్లిలో ఒంగోలు, బాపట్ల జిల్లాల ప్రజాప్రతినిధులుకు ఆత్మీయవిందు ఏర్పాటు చేశారు. ఇందులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుసౌజన్యలు పాల్గొన్నారు. వీరిని లోకేష్ ఆత్మీయంగా ఆహ్వానించారు. కుటుంబ సభ్యులయోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉజ్వల భవిష్యత్‌ను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ తమ ఇంటి గౌరవమంటూ మంగళగిరి పట్టుచీరను సౌజన్యకు అందించారు.

## ఆ.ప్ర.గ్రామీణబ్యాంకు రాష్ట్రంలో అతిపెద్ద 2వ బ్యాంకు

### -1351 బ్రాంచ్‌లు-1,32,424 కోట్లు లావాదేవాలు

### - నామమాత్రం వడ్డీతో అన్నిరకాల రుణాలు సత్వరమే

### - సత్వర సేవలు - డిపాజిట్స్ అత్యదిక వడ్డీ సద్వినియోగం చేసుకోవాలి

### - ఏపీజీబి ఆర్ఎం వెంకటేశ్వర్లు

### - క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం ఉంటే పోన్ చేయాలి



**కందుకూరు ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రాష్ట్రంలోనే అతిపెద్ద 2వ బ్యాంక్‌గా అవతరించిందని ఆ బ్యాంకు మార్కాపురం రీజనల్ మేనేజర్ ఈ వెంకట్వేర్లు తెలిపారు. పినాకిని బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రంలోని 4గ్రామీణ బ్యాంకులతో కలిసి కేంద్రరాష్ట్రప్రభుత్వాల ఆమోదంతో గత ఏడాది మే 25 తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంకుగా స్టేట్‌బ్యాంకు తరువాత అతిపెద్ద బ్యాంకుగా విస్తరించిందని ఆయన తెలిపారు. శుకృవారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంకులో మేనేజర్ బి.నాగేశ్వరరావు అధ్యక్షతన ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 1351శాఖలతో 23రీజనల్ కార్యాలయాలతో రూ.1,32,424కోట్ల వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుందన్నారు. లింగసముద్రం, గుడ్లూరులో త్వరలో నూతన బ్యాంకులు ప్రారంబిస్తామన్నారు. ఈ బ్యాంకులో అన్నిరకాలఆన్‌లైన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఖాతాదారులు సౌకర్యార్ధం అన్ని రకాలరుణాలును ఎటువంటి ప్రాసెస్ చార్జీలు లేకుండా త్వరితగతిన అర్హులందరికి నామమాత్రం వడ్డీతో మంజూరుచేస్తుందన్నారు. ప్రజలు ఈ బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులుకు, విద్యార్ధులకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, గృహ, వ్యాపార, విద్యారుణాలను నిబందనల మేరకు అపరిమితంగా అందచేయనున్నట్లు తెలిపారు. గృహనిర్మాణాలకు, ట్రాక్టర్లు, జేసీబీలు, ట్రక్కులు, కార్లు, ఆటోలు, తదితర వాహనాల కొనుగోలుకు, ఇతర బ్యాంకుల బదలాయింపులోనులకు, స్వదేశీ, విదేశీ విద్యాబ్యాసానికి ఎటువంటి ప్రాసెసింగు, లీగల్ తదితర చార్జీలులేకుండా రుణాలు మంజూరుచేయనున్నట్లు ఆయన వెల్లడించారు. వడ్డీ చెల్లింపులో పిక్స్‌డ్ మరియు ఫ్లోటింగ్ సౌకర్యం ఉందన్నారు. సీనియర్ సిటిజెన్స్ డిపాజిట్స్‌లో ఏ ఇతర బ్యాంకల్లో లేనట్లుగా రూ.7.7 నుంచి రూ.7.95శాతం వరకు వడ్డీ లభిస్తుందన్నారు. ఏఐఎఫ్ స్కీం ద్వారా రైతులుకు యంత్రాలు కొనుగోలుకు కేవలం 6శాతం వడ్డీతో రుణాలు మంజూరుచేస్తామన్నారు. ఖాతాదారులకు ఏబ్రాంచ్‌లో సేవాలోపం ఎదురైనా తన దృష్టికి తీసుకరావాలని ఆయన సూచించారు. స్ధానిక బ్రాంచ్‌మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు బ్రాంచ్ పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏజీఎం కోటేశ్వరరావు, ఖాతాదారులు ఉన్నం కృష్ణ, వలేటి శ్రీనివాసులు, రిటైర్డ్ ఏఎస్‌వో కె.శ్రీనివాసులు, రావి ప్రసాద్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 2 నూతన బ్రాంచ్‌లు ప్రారంభం:ఆర్ఎం

కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు, లింగసముద్రంలలో నూతనంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖలను త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఆర్ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు అన్ని రకాల ఆమోదం లబించిందన్నారు. ఆయా గ్రామాలలో తగు వసతికోసం అన్వేషిస్తున్నట్లు ఆర్ఎం వివరించారు.

## మానసిక ఆరోగ్యంపై అవగాహన సమావేశం

### - మానసిక వత్తిడి విద్యాబ్యాసానికి అవరోధం - ప్రిన్సిపల్ రవికుమార్



**కందుకూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

విద్యాబ్యాసానికి మానసిక వత్తిడి అవరోదం కల్గిస్తుందని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ఎం.రవికుమార్ అన్నారు. శుకృవారం స్ధానిక కళాశాల ఆవరణలో మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగ శ్రేయస్సు అనే అంశంపై అవగాహన సదుస్సు నిర్వహించారు. ఒంగోలు హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఆద్వర్యంలో జరిగిన సదస్సుకు ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు మానసిక ఆరోగ్యమే పునాదన్నారు. పరీక్షల ఒత్తిడి, భవిష్యత్తుపై ఆందోళన, ఆర్థిక సమస్యలు, కుటుంబ పరిస్థితులు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. వీటిని అదిగమించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రిటైర్డ్ లెక్చరర్ జీ వి శేషయ్య మాట్లాడుతూ మంచి మానసిక ఆరోగ్యం సమతుల్యమైన మరియు సంతృప్తి జీవితానికి దోహదం చేస్తుందన్నారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలన్నారు. ధ్యానం చేయించారు. మంచి విశ్రాంతి అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో వై కృష్ణ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రత్న కరుణకుమార్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేష్‌రాజా, కళాశాల లెక్చరర్లు డాక్టర్ మహబూబ్ బాషా, లూథర్, జయప్రశాంతి, హనుమంతరావు, రాఘవరావు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శనగ రైతులకు అండగా ప్రభుత్వం

- సీఎం యాప్‌లో నమోదు చేసుకుని మద్దతు ధర పొందండి
- నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- షెడ్యూల్ ప్రకారం పంటను సెంటర్లకు తీసుకెళ్లాలి
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపు



**మార్టూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

శనగ రైతులు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. పంట చేతికొచ్చిన వెంటనే సీఎంయాప్‌లో నమోదు చేసుకుని షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రైతులు ముందుగా సీఎం యాప్‌లో నమోదు చేయించుకోవాలని, ఇందుకోసం ఆర్ఎస్‌కే వద్ద అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు. రైతులకు సౌలభ్యం కోసం నియోజకవర్గం వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. రైతుల పేర్లు నమోదు చేసుకున్న తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తమ పంటను కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రద్దీ లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శనగ పంటకు మద్దతు ధర పొందాలంటే పంటలు కనీస నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. తేమ శాతం నియమిత పరిమితిలో ఉండాలన్నారు. ఈ ప్రమాణాలు పాటిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరుగుతుందని చెప్పారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఏలూరి పేర్కొన్నారు.

## ద్రోణాదుల గ్రామంలోని పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



**మార్టూరు,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని ద్రోణాదుల గ్రామంనందున్న పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిగా హెచ్‌ఈ మోడల్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ విధానాన్ని, సిలబస్ పరిశీలించారు. పాఠశాలలో బాలికలకు అదనపు మరుగుదొడ్డి అవసరతను గుర్తించి, నూతన మరుగుదొడ్డి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపటం జరిగింది. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు అమలవుతున్న 100 రోజుల ప్రణాళిక తీరును పరిశీలించి త్వరలో పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులతో మాట్లాడుతూ ముందు ముందు జీవితంలో ఎన్నో విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఉజ్వల భవిష్యత్తు ఉన్న మీకు పదో తరగతి పరీక్షలు ఉత్తీర్ణత అనేది ప్రారంభం మాత్రమేనని, మీరు సాధించాలని అనుకుంటే పెద్ద అంశం కాదు. కావున ప్రతి ఒక్క విద్యార్థి మనోధైర్యంతో ఈ కొద్దిపాటి పరీక్షలను వ్రాసి నూరుశాతం ఉత్తీర్ణత సాధించి, మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరుతేవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వెంకట స్వామి, జే.పోతురాజు, సీఆర్పీ జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం




**కొనకనమిట్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని మర్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వీడ్కోలు కార్యక్రమంలో తొలుత సరస్వతీ పూజ కార్యక్రమంతో మొదలై విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి లో ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని, విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచి భవిష్యత్తులో ఉన్నత చదువులలో కొనసాగే విధంగా కృషి చేయాలని ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి-1 షేక్ దాంగే పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరె నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ జయరామిరెడ్డి, గ్రామ పెద్దలు కల్లం గురవారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు హాజరై ప్రసంగించారు. పదవ తరగతి యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహించిన స్లిప్ టెస్ట్‌లలో ప్రీ ఫైనల్ పరీక్షల్లో భాగా రాణించిన విద్యార్థులకు బహుమతులతో అభినందించడం జరిగింది. పదో తరగతిలోని అన్ని సబ్జెక్టుల నుండి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మెరుగైన ఫలితాలు సాధించే విధంగా పదో తరగతి యాక్షన్ ప్లాన్, రైజింగ్ స్టార్, షైనింగ్ స్టార్స్‌లకు స్లిప్ టెస్టులు నిర్వహించి భాగా రాణించే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది. తదుపరి విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమానికి వివిధ గ్రామాల విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మండ్ల రామాంజనేయులు, సత్య రమేష్, కొండలరావు, మల్లిఖార్జునరావు, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సునీత, ఇందిరా, రవణమ్మ, జ్యోతి, ప్రతిమ, నాగలక్ష్మీ, కృష్ణవేణి, అస్మత్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వం హామీల అమల్లో ముందంజలో ఉంది : పఠాన్ ఇబ్రహీం ఖాన్



**మార్కాపురం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

గతంలో మోసపూరితమైన వాగ్దానాలు చేసి గెలిచింది కూటమి ప్రభుత్వం కాదని, గత వైస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ప్రభుత్వమేనని తెలుగు దేశం పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీం ఖాన్ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నారో వారందరికీ అమ్మ ఒడి" డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చి, చివరికి ఒక్కరికే పరిమితం చేశారని ఆయన విమర్శించారు. అలాగే పెన్షన్లు ఒక్కసారిగా రూ.3వేలు పెంచుతామని చెప్పి, సంవత్సరానికి కేవలం రూ.250 మాత్రమే పెంచిప్రజలను మోసంచేశారని ఆరోపించారు. వెలిగొండ ప్రాజెక్ట్ పనులు పూర్తికాకపోయినా, ట్యాంకర్ల ద్వారా నీటిని తోడించి జాతికి అంకితం చేసిన ఘనత కూడా గత వైసీపీ ప్రభుత్వానికేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని కొన్ని హామీలను కూడా అమలు పరుస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విమర్శలు చేసే స్థాయిలో తమ కూటమి ప్రభుత్వం లేదని పఠాన్ ఇబ్రహీం ఖాన్ తెలిపారు.

## మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమీక్ష

- రాజీమార్గంలో కేసుల పరిష్కారంపై న్యాయవాదులకు దిశానిర్దేశం



**మార్కాపురం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

వచ్చేనెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావాలనే ఉద్దేశంతో స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌లో మార్కాపురం న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ సివిల్ జడ్జి బి. దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎం.సుభవాణి ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయలోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సవివరంగా చర్చించారు. కక్షిదారులకు లోక్ అదాలత్ ప్రయోజనాలను వివరించి, రాజీకి అనుకూలమైన కేసులను ముందుగా గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించే విధంగా న్యాయవాదులు కృషిచేయాలని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి బి. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, వివాహ సంబంధకేసులు తదితర వివాదాలను సులభంగా, త్వరితగతిన రాజీమార్గంలో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. కక్షిదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ వివాదాలను సఖ్యంగా ముగించుకోవాలని తెలిపారు.

## రంజాన్ మాసం సందర్భంగా శ్రీనివాసవర్మ ఇఫ్తార్ విందు





**సీఎస్‌పురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండలంలోని చింతపూడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, జీవీఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ గుంటిమడుగు శ్రీనివాసవర్మ శుక్రవారం స్థానిక ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందును దాత శ్రీనివాసవర్మ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసవర్మ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కులం, మతాలకు అతీతంగా అందరు ఐక్యంగా ఉండాలని శ్రీనివాసవర్మ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మను ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఎన్‌సీ మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పోకల మాలకొండయ్య, పఠాన్ కాజా, రేనాటి వెంకటేశ్వర్లు, బుట్టా వెంకటేశ్వర్లు, షేక్ రహిమాన్, పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ముత్యాల నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు



**సీఎస్‌పురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, గూడంరెడ్డి రమణారెడ్డి విశిష్ట పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారిచేత అర్చకులు పంచాగ్నుల ఆమ్మూర్తి త్రిముఖ దుర్గాదేవి, భర్గలేశ్వర, కాలభైరవ, నగరేశ్వర ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహింపచేశారు. పూజల అనంతరం వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కారు

- ఇద్దరికి తీవ్ర గాయాలు - కారు బస్సు ముందు భాగాలు నుజ్జు నుజ్జు









**పెద్దదోర్నాల,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వేగంగా దూసుకొచ్చిన కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల కేంద్రమైన దోర్నాల మల్లిఖార్జున నగర్ వద్ద శ్రీశైలం రోడ్డులో శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది. హోటల్ వద్ద రోడ్డు పక్కన ఆర్టీసీ బస్సు ఆగింది. వేగంగా దూసుకొచ్చిన కారు ఆగి ఉన్న ఆర్టీసీ బస్సు ముందు భాగం ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న మహారాష్ట్రకు చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొన్న ప్రభావంతో కారు ముందు భాగంగా పూర్తిగా నుజ్జు నుజ్జుగా మారగా, బస్సు ముందు భాగంగా కూడా ఒక వైపు కొంత భాగం నుజ్జయింది. అతి వేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఆర్టీసీ బస్సులో ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. కారులో ఉన్న ఇద్దరికి మాత్రం తీవ్ర గాయాలు అయ్యాయి. వీరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందుతున్నారు. ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సహకార సంఘాల సమ్మెతో రైతాంగ సేవలకు అంతరాయం

- జిఓ 36 అమలు, పీఆర్‌సీ, ఇన్సూరెన్స్ తదితర డిమాండ్లపై ఉద్యోగుల ఆందోళన



**మార్కాపురం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా మార్కాపురం జిల్లా కేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డీకేఎం రఫీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అప్కాబ్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయానికి గత 18నెలలుగా పలు మార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పిఎసిఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిరక్ష ్యం కొనసాగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2060 ప్రాథమికవ్యవసాయ సహకార సంఘాలకు చెందిన సుమారు 9000 మంది ఉద్యోగులు ఇప్పటికే విజయవాడలో ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన తెలిపి ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారని, అయినా స్పందన రాకపోవడంతో సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు ఉద్యోగులకు జిఒ 36 అమలు చేయాలని, 2019, 2024 పీఆర్‌సీని వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో కనీసం 50 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుటీ సీలింగ్‌గా ఉన్న రూ.2 లక్షల పరిమితిని ఎత్తివేసి చట్ట ప్రకారం పూర్తి గ్రాడ్యుటీ చెల్లించాలని, 2019 తర్వాత నియమితులైన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే పదవీ విరమణ వయస్సును 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, సంఘాల లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదనంగా రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. సమ్మెకు మద్దతుగా పిఎసిఎస్ మార్కాపురం చైర్‌పర్సన్ జవ్వాజీ రామానంజులరెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి.సోమయ్య, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ పి రూబెన్, రైతు సంఘం నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజీ రాజు, సహకార సంఘ ఉద్యోగుల సంఘం నాయకులు పీఎల్ రంగయ్య, ఎర్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్ బాషా, శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమ్మె కారణంగా జిల్లాలో సహకార సంఘాల కార్యకలాపాలు నిలిచిపోవడంతో రైతులకు అందాల్సిన పలు సేవలు తాత్కాలికంగా అంతరాయం కలిగినట్లు సమాచారం.

# బీసీ హాస్టల్‌లో ఆకస్మిక తనిఖీ

- విద్యార్థుల సమస్యలపై ఎంపీడీవో జాన్ సుందరరావు ఆరా



**పెద్దారవీడు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

పెద్దారవీడు పంచాయతీలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను ఎంపీడీవో జాన్ సుందరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లోవిద్యార్థులకు కల్పిస్తున్న వసతి, భోజన సౌకర్యాలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడివారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిదిద్దాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిందిగా సూచించారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యమని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు సమర్థంగా అమలు కావాలని ఎంపీడీవో స్పష్టం చేశారు.

### లంచం తీసకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడిన కంభం ఏవో షేక్ మహమ్మద్





**కంభం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

పురుగు మందుల షాపు యజమాని వద్ద కంభం మండల వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంఘటన శుక్రవారం జరిగింది. నెల్లూరు ఏసీబీ ఇన్చార్జి డిఎస్పి రామకృష్ణుడు విలేకరులతో మాట్లాడుతూ కంభం మండలం తురిమెళ్ళ గ్రామంలో శ్రీ అంజలి ఫర్టిలైజర్స్ పురుగుమందుల షాపు నడుపుతున్న ఆర్. రవికుమార్ 2025 సంవత్సరంలో కొత్త స్టాకు కొనుగోలు చేసి మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ కు సమాచార ఇచ్చినా స్పందించని వ్యవసాయ అధికారి మొత్తం స్టాక్‌ను అమ్మేవరకు నమూనాలు సేకరించకపోవడమే గాక లంచం కోసం వేధించాడు. వ్యాపార లైసెన్సు రద్దయ్యేందుకు కారణమయ్యే ఇనాక్టివ్ నోటీసును పై అధికారులు పంపకుండా ఉండేందుకు 20వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు రవికుమార్ ఒంగోలులోని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారి షేక్.మహమ్మద్ కు డబ్బు ఇచ్చేందుకు కార్యాలయం వద్దకు రాగా ఇంటికి రమ్మని చెప్పడంతో బాధితుడు రవికుమార్ శుక్రవారం మధ్యాహ్నం ఇంటికి వెళుతున్న వ్యవసాయాధికారి మహమ్మద్ కు 20 వేలు ఇవ్వగా వాటిని జేబులో పెట్టుకొని వెళ్లే సమయంలో అక్కడే చుట్టుపక్కల మాట వేసి ఉన్న ఏసీబీ అధికారులు వ్యవసాయ అధికారిని చుట్టుముటగా పారిపోయేందుకు ప్రయత్నించి చివరకు రావిపాడు కు వెళ్లే ఎస్సి బాలుర హస్టల్ వద్ద పట్టు పడడ్డాడు. తాము రవికుమార్ కి ఇచ్చిన నోట్ల నెంబర్లు, వ్యవసాయ అధికారి వద్ద దొరికిన నోట్ల నెంబర్లు ఒకటే కావడంతో వ్యవసాయ అధికారి అహ్మదును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు డిఎస్పి రామకృష్ణుడు తెలిపారు. ఈదాడుల్లో నెల్లూరు ఏసీబీ సీఐ విజయ్ కుమారి, ఒంగోలు ఏసీబీ ఇన్ స్పక్టర్ శేషు, ఎస్సై ప్రసాద్ ఇంకా పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## కాయకోకుల రమణమ్మను పరామర్శించిన దద్దాల



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకులు కాయకోకుల నాగరాజు సతీమణి కాయకోకుల రమణమ్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసివారి నివాసంలో ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన వివరాలు అలాగే ప్రస్తుతంఆమె ఆరోగ్య పరిస్థితులను నాగరాజుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం



**మార్కాపురంటౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం మోపుతున్నట్లు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మార్కాపురం జిల్లా అధ్యక్షులు కంభం వెంకటరమణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రాలకు ఆదేశాలు ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహంగా వుందన్నారు. వాటిపై కఠినచర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) తీవ్రంగా స్పందించిందన్నారు. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించిందన్నారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉదహరించిందన్నారు. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపిందన్నారు. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొందన్నారు. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు స్టేట్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించిందన్నారు. ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టిందన్నారు. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయన్నారు, ఈ సంస్థలు ఎన్‌హెచ్‌ఆర్‌సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడిందన్నారు. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలుకొనసాగుతున్నాయని పేర్కొందన్నారు. ఈనేపథ్యంలో అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్‌సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసిందన్నారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదికఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించిందని వెంకట రమణారావు తెలిపారు.

### పట్టుదలతో శ్రమిస్తే విజయం సొంతం ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు బాలలత



**సింగరాయకొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

పట్టుదల, క్రమశిక్షణతో శ్రమిస్తే విజయం సొంతమవుతుందని సి.ఎస్.బి ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకురాలు బాలలత పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చైతన్య స్ఫూర్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో ఎదురైన అవమానాలు, అడ్డంకులను అధిగమిస్తూ రెండుసార్లు సివిల్స్ పరీక్ష రాసిన విషయాన్ని వెల్లడించారు. మొదటి ప్రయత్నంలో 399వ ర్యాంకు, రెండో ప్రయత్నంలో 167వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. సాధారణ మార్కులతో చదువు పూర్తి చేసిన తాను క్రమశిక్షణ, ఏకాగ్రత, కఠోర శ్రమతో ఉన్నత స్థానానికి చేరుకున్నానని వివరించారు. ఐఏఎస్ కావాలంటే అద్భుతమైన తెలివితేటలు తప్పనిసరి కాదని, ఏకాగ్రత, నిరంతర కృషి చేస్తే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఏ.ఐ యుగంలో రాబోయే ఐదు నుంచి పది సంవత్సరాల్లో ఉద్యోగావకాశాల్లో పెద్ద మార్పులు సంభవిస్తాయని, బహుళ నైపుణ్యాలు కలిగిన వారికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సైకం వెంకటేశ్వరరావు, హెచ్ఎం శ్రీవిద్య, అజయ్ విక్రమ్, తాజాగా ఎంపికైన మున్సిపల్ కమిషనర్ ఎం. రవీంద్రబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తౌషిక్ మృతి కేసు విచారణ ప్రారంభం

- ఎట్టకేలకు కదిలిన త్రిసభ్య కమిటీ
- మూలగుంటపాడు దర్యాప్తు నేటికి వాయిదా

**సింగరాయకొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండలంలోని మూలగుంటపాడు గ్రామం శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ బాత్‌రూమ్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కనిగిరి విద్యార్థి సయ్యద్ తౌషిక్ ఘటనపై ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ నియమించిన త్రిసభ్య కమిటీ శుక్రవారం విచారణ ప్రారంభించింది. ఈ నెల 14వ తేదీన సింగరాయకొండ లో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి, శిశు సంక్షేమ శాఖ అధికారి, సింగరాయకొండ తహసీల్దార్‌లతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఇచ్చిన గడువు ముగిసే రోజున కమిటీ విచారణ చేపట్టడం గమనార్హం. ఈ ఘటన మూలగుంటపాడులో జరిగినప్పటికీ విద్యార్థి కనిగిరికి చెందినవాడిగా ఉండటంతో అక్కడి ప్రగతి స్కూల్‌లో విచారణ ప్రారంభించారు. ఒంగోలు నుంచి విద్యాశాఖ అధికారులు కూడా హాజరయ్యారు. తల్లిదండ్రులు, బంధువులు, స్కూల్ యాజమాన్యం, సిబ్బందిని ప్రశ్నించి రిజిస్టర్లు పరిశీలించారు. మృతి చెందిన విద్యార్థి కనిగిరి ప్రగతి స్కూల్‌లో విద్యార్థిగా నమోదు చేయబడి రోజువారీ హాజరు నమోదు చేస్తున్నట్లు గుర్తించినట్టు సమాచారం తెలిసింది. మూలగుంటపాడులో మృతి చెందిన విద్యార్థికి కనిగిరిలో హాజరు నమోదు కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. చీకటి పడడంతో మూలగుంటపాడులో చేపట్టాల్సిన తదుపరి విచారణను శనివారానికి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. పూర్తి స్థాయి లో విచారణను వేగవంతం చేసి నిజానిజాలు వెలుగులోకి తీసుకొని వచ్చి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### అంగరంగ వైభవంగా శ్రీ జగదాంబ సమేత మార్కండేయస్వామి దేవస్థానం రథోత్సవం







**మార్కాపురం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

మార్కాపురం పట్టణంలో శ్రీ జగదాంబ సమేత మార్కండేయ స్వామి దేవస్థానం వార్షిక రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ముఖ్య అతిథిగా హాజరై భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగామంత్రి స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో సౌహార్దపూర్వకంగా సమావేశమయ్యారు. అనంతరం ఇద్దరూ కలిసి పట్టణంలోని ఓ నగల దుకాణం నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత అమ్మవారి శాల కమిటీ ఆహ్వానం మేరకు వారు అమ్మవారి శాలకు విచ్చేసి వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. భక్తుల నినాదాలు, వేదఘోషలు, మంగళ వాయిద్యాల నడుమ రథం పట్టణ వీధుల్లో విహరించింది. రథోత్సవాన్ని దర్శించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఈ రథోత్సవం కన్నుల పండుగలా సాగి భక్తుల్ని ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.

## వైఎస్సార్సీపీని బలహీనపరిచే కుట్రలను తిప్పికొడతాం

- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్



**సింగరాయకొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

అధికార పార్టీకి చెందిన బయటి వ్యక్తులు వైఎస్సార్సీపీని బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని, వాటిని బలంగా తిప్పికొడతామని మాజీ మంత్రి, కొండెపి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. శుక్రవారం సింగరాయకొండలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ అవినీతి చర్యలను ప్రశ్నించే వారిపై కూటమి ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని కేసులు నమోదు చేస్తోందని విమర్శించారు. ఇలాంటి అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొని మరింత బలంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న బయటి వ్యక్తులు వైఎస్సార్సీపీని బలహీనపర్చే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి చర్యలను తిప్పికొడతామని అన్నారు. ప్రస్తుతం వైఎస్సార్సీపీ రోజురోజుకూ బలోపేతం అవుతుండటాన్ని చూసి దానిని చిన్నాభిన్నం చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్‌రెడ్డికు బడుగు, బలహీన వర్గాలు, దళితులు అండగా ఉన్నారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసీ సభ్యులు బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి, చింతపల్లి హరిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తౌషిక్ ఘటనపై వేగవంతమైన విచారణకు దద్దాల డిమాండ్




**కనిగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
కనిగిరి మున్సిపాలిటీ 9వ వార్డుకు చెందిన సయ్యద్ ఆలీ, మౌలాభి దంపతుల కుమారుడు తౌషిక్ సింగరాయకొండలోని నవోదయ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతూ అనుమానస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ స్పందించారు. ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిజనిజాలు వెలికితీయాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి తౌషిక్ కుటుంబాన్నిపరామర్శించిన దద్దాల, బాధిత తల్లిదండ్రులను ఓదార్చిధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఈ కేసుకు సంబంధించిన ప్రత్యేకాధికారి సీఐ ఖాజావలితో ఫోన్‌లో మాట్లాడి, విచారణ వేగవంతం చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని, విద్యాసంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని దద్దాల హెచ్చరించారు. తౌషిక్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము పోరాడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పోలిచెర్ల రహీం భాష, నెంబర్ షరీఫ్, షేక్ ఖాశీంసా, వంకదారి రాజు,మాలి, చిన్ని,కొండలరావు,తోక బ్రహ్మయ్య,షేక్ ఖాజా,నర్సింగ్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల భద్రతకై కొత్త వాహనాలు శుభపరిణామం - ఎమ్మెల్యే ఉగ్ర

**- పోలీసు శాఖకు వాహనాల కొనుగోలు నిర్ణయం పట్ల ఎమ్మెల్యే ఉగ్ర అభినందన**

**కనిగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
రాష్ట్ర పోలీసు శాఖకు కొత్త వాహనాల కొనుగోలు నిర్ణయం శుభపరిణామమని కనిగిరి శాసనసభ్యుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం తెలిపారు. అసెంబ్లీలో మాట్లాడుతూ మా ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌లో ఒక్క సారైన వాహనం లేదు. ప్రస్తుతం ఉన్న వాహనాలు 12-13 సంవత్సరాల పాతవి. మరియు దాదాపు ప్రైవేటు వాహనాలపైనే పోలీసులు ఆధారపడుతున్నారు అని వివరించారు. మనం పండుగలు జరుపుకుంటే, ప్రజల భద్రత కోసం పగలు రాత్రి కష్టపడేది పోలీసులు. ఎటువంటి సంఘటన జరిగినా ముందుగా పరిగెత్తేది వాళ్లే.. అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమస్యను గుర్తించి, కొత్త వాహనాల కొనుగోలు నిర్ణయం తీసుకోవడం శుభ సూచకం అని ఎమ్మెల్యే ఉగ్ర పేర్కొన్నారు.

# సైబర్ నేరాలకు చెక్‌పోస్టు

**- సీఎం చంద్రబాబు విజన్‌పై ఉగ్రప్రశంస**

**- ఆధునిక వాహనాలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌లు, ఏఐ టెక్నాలజీ వినియోగంపై దృష్టి**



**కనిగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
రాష్ట్ర పోలీసు వ్యవస్థను ఆధునీకరించి ప్రజలకు భద్రత కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు శుభపరిణామమని కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. అసెంబ్లీలో 2026-27 హోం శాఖ బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల వెనుకబడ్డ పోలీసు వ్యవస్థను ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమగ్రంగా బలోపేతం చేస్తోందని తెలిపారు.

**దేశ నిధుల్లో 25 శాతం వాటా రాష్ట్రానికి సీఎం బ్రాండ్ ఇమేజ్ ప్రతిఫలం :**
2025-26 బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం దేశ వ్యాప్తంగా పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రావడం సీఎం చంద్రబాబునాయుడ్కానికి నిదర్శనమని అన్నారు. ఇది ప్రభుత్వ విశ్వసనీయతను స్పష్టంగా చూపుతుందని పేర్కొన్నారు. పోలీసుకు ఆధునిక వాహనాలు- శుభపరిణామం అనేక పోలీస్ స్టేషన్లలో పాత వాహనాలు లేదా ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ముందుగా స్పందించే పోలీసులకు ఆధునిక వాహనాల కేటాయింపు శుభపరిణామమని ఉగ్ర పేర్కొన్నారు.

**ప్రతి జిల్లాకు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ అవసరం :**
సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో టీచర్లు, రిటైర్డు ఉద్యోగులు, సామాన్య ప్రజలు ఓటీపీ మోసాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి జిల్లా లేదా నియోజకవర్గంలో సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఈ నేరాలకు చెక్‌పోస్టులా పని చేస్తుందని సూచించారు.

**గంజాయి, క్రికెట్ బెట్టింగ్‌పై కఠిన చర్యలు :**
క్రికెట్ బెట్టింగ్ కారణంగా యువత అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. పాఠశాలల సమీపంలో గంజాయి విక్రయాలను పూర్తిగా అరికట్టాలని, యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్(ఈగిల్ టీం) కృషితో 90శాతం తగ్గిన మాదక ద్రవ్యాల సమస్యను పూర్తిగా నిర్మూలించాలని పిలుపునిచ్చారు.

**ఫోరెన్సిక్ ల్యాబ్‌ల పెంపు - విచారణ వేగవంతం :**
డీఎన్ఏ ఇవాల్యుయేషన్‌లో రాష్ట్రానికి జాతీయ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సంఖ్య పెంపుతో కేసుల విచారణ వేగవంతం అవుతుందని సూచించారు. టెక్నాలజీ, ఏఐ వినియోగంతో నేర నియంత్రణ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా విపత్తు నిర్వహణలో సమర్థత పెరిగిందని గుర్తు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగంతో మిస్సింగ్ కేసుల్లో 63 శాతం విజయవంతమైన ట్రేసింగ్ సాధించామని తెలిపారు. టెక్నాలజీ వినియోగం పెంచితే నేర నియంత్రణలో మరింత మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పారు.

**జైళ్లలో సైకియాట్రిక్ కౌన్సెలింగ్ అవసరం :**
ఖైదీల మానసిక స్థితి మెరుగుపరిచేందుకు సైకియాట్రిస్టల కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత వారు సమాజానికి సానుకూల సంకేతం ఇవ్వగల విధంగా వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడ్డారు.

**పోలీసులకు సంక్షేమం - దుబాయ్ తరహా ప్రాధాన్యం :**
సివిల్ పోలీసుల కొరతను తీర్చేందుకు నాలుగు కొత్త బెటాలియన్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. యాక్సిడెంటల్ గ్రూపు ఇన్సురెన్స్‌ను రూ.20లక్షల నుంచి రూ.40లక్షలకు పెంచడం శుభపరిణామమని అభినందించారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన టీఏ, డీఏ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసినట్లు పేర్కొన్నారు. దుబాయ్ తరహాలో పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని సూచించారు.

**రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆధునికీకరణ- ప్రజల భద్రతే లక్ష్యం :**
రాష్ట్ర పోలీసు వ్యవస్థను ఆధునికీకరించి ప్రజలకు భద్రత కల్పించడం సీఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు.

# టీడీపీ బూత్‌లలో బలం పెంపే లక్ష్యం

**- గ్రామాల వారీగా టీడీపీ విశ్లేషణ**




**కనిగిరి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
మార్కాపురం నియోజకవర్గంలోని కొనకనమిట్ల మండలం బూత్ నంబర్లు 179, 180 పరిధిలోని గొట్లగట్టు, నాయుడుపేట, ఎస్‌సీపాలెం ప్రాంతాల్లో మాజీ ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ నాయకులు పర్యటించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీకి లభించిన మెజార్టీపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తూ, బూత్‌లను మరింత బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యంగా కార్యచరణపై చర్చించారు. బూత్‌లు బలంగా నిలవడానికి దోహదపడిన కారణాలపై నాయకులు లోతైన విశ్లేషణ చేశారు.విజయానికి తోడ్పడిన వ్యూహాలు, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో సన్నిహిత అనుసంధానం,స్థానిక సమస్యల పరిష్కారంలో చూపిన చురుకుదనం వంటి అంశాలను గుర్తించారు. ఇదే మోడల్‌ను బలహీనంగా ఉన్న బూత్‌లలో అమలు చేసి పార్టీ స్థాయిని మరింత బలపర్చాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నిర్వహించబడినదిగా వెల్లడించారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల వారీగా ఓటింగ్ సరళి,స్థానిక సమస్యలు, పార్టీ శ్రేణుల సమన్వయం, బూత్ స్థాయిలో ఎదరైన సవాళ్లు వంటి అంశాలపై చర్చించి, భవిష్యత్ ఎన్నికల్లో మరింత మెజార్టీ సాధించేందుకు ప్రతి బూత్‌ను శక్తివంతంగా తీర్చిదిద్దాలని నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ కార్యక్రమాలనుప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాసులు,బూత్ కన్వీనర్ పోట్ల వెంకటేశ్వర్లు, పరిటాల సుబ్బయ్య, నాయుడుపేట ఎస్‌సీ పాలెం కన్వీనర్ కోలా వెంకటయ్య, సురేష్, తమ్మనేని పెద్దిరెడ్డి, పొదిలి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు




**వేటపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
వేటపాలెం మండలం రామన్నపేట గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు ఈనెల 21,22వ తేదీలలో వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులకు ఆహ్వాన పత్రికలను అందజేస్తూ కార్యక్రమ వివరాలను కమిటీ సభ్యులు వెల్లడించారు. ఫిబ్రవరి 21న శనివారం ఉదయం 8.30గంటలకు పుణ్యాహవచనం,గణపతి పూజ, ప్రత్యేక హోమాలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం వరకు వివిధ ధార్మిక కార్యక్రమాలు, భజనలు నిర్వహించబడి ఫిబ్రవరి 22 ఆదివారం ఉదయం 6గంటల నుండి మహాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించి ఉదయం 10.18 గంటలకు శుభ ముహూర్తన శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు అన్నసంతర్పణ నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాలకు గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని, ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయని, గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, పాలకం శేఖర్, పాలకం వెంకటస్వామి, వెల్లూరి శ్రీను, శివాజీ, మల్లిఖార్జున, పోలయ్య, సురేష్, కోరారు.

## అసైన్డ్ భూమి కలిగిన రైతులకు కూడా విశిష్ట సంఖ్య నమోదు

**- మండల వ్యవసాయాధికారి రవికుమార్**



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఈ నెలాఖరులోగా వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా రైతు విశిష్ట సంఖ్య కొరకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం త్వరలో విడుదల చేసే పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ, పంటల భీమా,రాయితీపై సూక్ష్మ సేద్య, వ్యవసాయ పరికరాలు, అలాగే సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు పొందగలరని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామ వ్యవసాయ సహాయకులు నజ్మా ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గ్రామంలో అసైన్డ్ రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేపట్టారు. ఇప్పటి వరకు కేవలం పట్టా భూమి కలిగిన రైతులకు మాత్రమే విశిష్ట సంఖ్య నమోదుకు అవకాశం ఉందని, కానీ ఇప్పుడు అసైన్డ్ భూమి కలిగిన రైతులకు కూడా విశిష్ట సంఖ్య నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. కాబట్టి రైతులందరూ త్వరగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే రబీ సీజన్లో పంటలు పండించిన రైతులు ఈ పంట నమోదుకు చివరి రోజు అయిన ఫిబ్రవరి 25వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలన్నారు.

# యక్కంటి వారి వివాహ వేడుకలో దద్దాల



**హనుమంతునిపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలం మహ్మదాపురం గ్రామంలోయక్కంటి జగన్‌మోహన్‌రెడ్డి-తిరుపతమ్మ దంపతుల కుమార్తె యక్కంటి స్నేహలతారెడ్డి వివాహ మహోత్సవంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామల సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ఆర్డీవో విచారణ



**వెలిగండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు మండలానికి చెందిన పలువురు అర్జీలు సమర్పించిన నేపథ్యంలో శుక్రవారం కనిగిరి ఆర్డీవో జి.కేశవర్ధన్‌రెడ్డి మండలంలో పర్యటించారు. పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన గోకులం గ్రామానికి చెందిన బత్తుల చెన్నమ్మ, రామలింగాపురం గ్రామానికి చెందిన బత్తుల వెంగళరావు, గజ్జల తిరుపతిరెడ్డి, గజ్జల తిరుపాలమ్మలు పీజీఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలపై విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా చేసిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి లబ్దిదారులకు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం బాలికల వసతి గృహం, లైబ్రరీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, పీఏసీఎస్ భవనాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. వీరి వెంట తహసీల్దార్ వాసు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## తెలుగు తమ్ముళ్లు మై టీడీపీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలి - ఇంద్ర



**వెలిగండ్ల,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు మై టీడీపీ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మై టీడీపీ యాప్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక మండలపార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంద్రభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశ: పార్టీలో కార్యకర్తలకు సముచితమైన స్థానం లభిస్తుందని, కార్యకర్తలు తాము కార్యకర్తలుగా నిరూపించుకునేందుకు ఏ నాయకుడి వెనుకాల తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. కార్యకర్తలు వారు పార్టీకి చేస్తున్న సేవలను మై టీడీపీ యాప్ ద్వారా పార్టీ కుటుంబ సభ్యులతో పంచుకోవచ్చునిఅన్నారు. అలాగే మై టీడీపీ యాప్ ద్వారా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లకు గ్రేడ్లు కేటాయించడం ద్వారా పార్టీ ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూములను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండలంలో రెవెన్యూ సమస్యలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు మండలపరిధిలోని అంకగోపాలపురం, వలేటివారి పాలెం, చుండి, కొండ సముద్రం గురువారం సబ్ కలెక్టర్ హిమవంశీ భూములు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన భూములకు సంబంధించిన పలు పత్రాలను పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ ఆఫ్రీన్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, వీఆర్వో సింహాద్రి, గ్రామ సూపర్‌వైజర్లు సాదిక్, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల సభ్యులకు జీవనోపాదుల సర్వే

**- సభ్యులందరూ సర్వేలో పాల్గొని వివరాలు తెలపాలి - ఏపీఎం**



**లింగసముద్రం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలంలో గత రెండు రోజుల నుండి పొదుపు సంఘాల సభ్యులకు జీవనోపాధుల పైన సర్వే నిర్వహిస్తున్నామని ఏపీఎం కట్టిపల్లి సింహాద్రిరావు తెలిపారు.సర్వేపై పరిశీలన నిమిత్తం అన్నెబోయినపల్లి వచ్చిన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేయుటకు మండలంలో 983 పొదుపు సంఘాల సభ్యులకు సర్వే నిర్వహిస్తున్నామని ఇప్పటికే బ్యాంకు రుణాల ద్వారా రూ.30 కోట్ల రూపాయలకు పైగా రుణాలు అందజేసి జీవనోపాధి పెంపుదల కోసం సూక్ష్మరుణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీసీలు మాధవ్, మాధవరావు, నారాయణమ్మ, సుందరం, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి సీతమ్మకు చింతలపూడి నివాళి



**అద్దంకి,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మండలంలోని, నాగులపాడు గ్రామంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంత రావు మాతృమూర్తి జ్యోతి సీతమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో అద్దంకి పట్టణ వైఎస్ఆర్సీపీ కన్వీనర్ కాకాని రాధాకృష్ణమూర్తి, కొరిశపాడు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ పాలపర్తి శ్రీధర్ (చిట్టి), స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో 461 వ రక్త దానం



**అద్దంకి , ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
రక్త హీనత సమస్యతో బాధ పడుతున్న అద్దంకి వాసి దగ్గు రమాదేవికి అత్యవసరముగా బి నెగటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యుల చెప్పగా, వారు రోటరీ బ్లడ్‌బ్యాంకు డైరెక్టర్,సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం అధ్యక్షులు చుండూరి మురళీ సుధాకరరావుని సంప్రదించారు. మురళీ సుధాకరరావు, గునుపూడి శంతన్‌ని ప్రోత్సహించి రక్తదానం చేయించారు. మురళీ సుధాకరరావు ప్రోత్సహించి చేయించిన 461 వ రక్త దానం.ఈ కార్యక్రమములో రోటరీ కార్యదర్శి అళహరి హరి ప్రసాద్, చుండూరి మురళీ సుధాకరరావు, పువ్వాడ రామ కోటేశ్వరరావు, గూడా లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

# గాంధీకి నివాళుర్పించిన అశోక్ కుమార్



**అద్దంకి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ , పట్టణంలోని 18వ వార్డు గుమ్మా గాంధీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో అద్దంకి పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కాకాని రాధా కృష్ణమూర్తి, వివిధ హోదాల్లో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు ఉన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఫేర్వెల్ కార్యక్రమం



**అద్దంకి ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికలు ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కటకం శ్రీనివాసరావు అధ్యక్షతన టెన్త్ క్లాస్ విద్యార్థులు ఫేర్వెల్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కె.వి శ్రీనివాస్‌రావు పాల్గొని విద్యార్థులకు అమూల్య సందేశాన్ని అందించారు. విద్యార్థులు సంస్కృతిక పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగ ప్రసూన, సుంకర శ్రీదేవి, ఉపాధ్యాయ సెక్రెటరీ ఉమాజ్యోతి, ఉపాధ్యాయులు, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడ్లూరులో జాయింట్ కలెక్టర్ పర్యటన



**కందుకూరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**
గుడ్లూరు మండలంలోని చేవూరులో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి ఐఏఎస్ శుకృవారం పర్యటించారు. రామదూత ఆశ్రమానికి భూబదలాయింపు నిమిత్తం ఆమె క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించారు. మార్కెట్‌ధర చెల్లిస్తామంటూ 4.93 ఎకరాల భూమికోసం ఆశ్రమ నిర్వాహకులు ప్రభుత్వాన్ని సంప్రదించారు.ఈ నేపద్యంలో సర్వే నంబర్ 8792లోని భూమిని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీతోపాటు స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## మహిళా సభ్యుల ఇన్కమ్ ప్రొఫైల్ సర్వేను పరిశీలించిన వెలుగు బృందం



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
సంతనూతలపాడు అంబేద్కర్ నగర్ నందు శుక్రవారం నాడు గ్రూపు సభ్యుల ఇన్కమ్ ప్రొఫైల్ సర్వేను మండల వెలుగు ఏపీఎం టి.బాబురావుతో కూడిన బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులతో సమావేశమై వారి ఆదాయ, వ్యయాలపై సమీక్షించారు.గ్రూపు మహిళా సభ్యుల యొక్క జీవనోపాదులు, ఆదాయ వ్యయాలు,నికర ఆదాయం,వారి పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ సీహెచ్ శ్రీనివాసులు, వీఓఏ రమ్య తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పాదరక్షలతో వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని పట్టుకోవడం హేయమైన చర్య



**సంతనూతలపాడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
శాసన మండలిలో పాదరక్షలతో వైసీపీ ఎమ్మెల్సీలు అందరి ఆరాధ్యదైవం శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని పట్టుకోవడం హేయమైనచర్య అని సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆరోపించారు. సంతనూతలపాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది వెంకటేశ్వరస్వామికి అపచారంగా భావించాల్సి వస్తుందని అదే విధంగా హిందూ సమాజాన్ని గాయపరిచే విధంగా ఈ చర్య ఉందని హరిబాబు పేర్కొన్నారు.శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు హద్దులు దాటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఫోటోలు పట్టుకుని ర్యాలీగా చెప్పులతో రావడం సభ్య సమాజాన్ని అపహాస్యం చేయడమేనని ఆయన ఆరోపించారు. వెంకటేశ్వరస్వామిని రాజకీయాలకు ముడి పెట్టడం చాలా దుర్మార్గమైన చర్య అని వైసీపీ నేతలకు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఇది అలవాటై పోయిందని ఆయన విమర్శించారు.వైసీపీ పాలనలో లడ్డులోకల్తీ జరిగిన విషయం నేడు ప్రతిఒక్కరికి తెలిసిందేనని ఆయన అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు బుద్దితెచ్చుకుని వెంకటేశ్వర స్వామి భక్తులకు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హరిబాబు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లిసురేష్‌బాబు, మండల తెలుగుయువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు,మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, తెలుగు మహిళా అధ్యక్షురాలు నార్న మాధవిలత, టీడీపీ నాయకులు సాదినేని శ్రీరామమూర్తి, గుంటూరు రంగనాయకులు,చెరుకూరి వెంకట సుబ్బయ్య,ఆళ్ల రామ్మోహన్, అబ్బూరి బలరాం,అడ్డగబొట్టు మాధవ తదితరులు పాల్గొన్నారు.

**దావా సమను**
**అండర్ ఆర్డరు 5 రూల్సు 1&5 ఆఫ్ సి.పి.సి**
**కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.151/2021**
బొనావత్ అలియాస్ గోనావత్ రవీంద్రనాయక్....
పిటీషనరు/వాది
వర్సెస్
షేక్ జరీనాబేగం.....రెస్పాండెంట్/ప్రతివాది
టు
ప్రతివాది:
షేక్ జరీనాబేగం
భర్త లేట్ అబ్దుల్‌షుకూర్, ముస్లిం,
వయస్సు 60 సం॥లు గృహిణి,
ఆర్టీసి బస్‌స్టాండ్ ప్రక్కన,
పామూరు టౌన్ &మండలం,
మార్కాపురం జిల్లా,
పై నెంబర్ దావాలో పరిహారములు పొందగోరి వాది మీపైన దావా దాఖలు వేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తేది:06-03-2026న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనేది లేనిచో మీపరోక్షం నందు విమర్శచేసి వ్యాజ్యమును తీర్మానించబడునని తెలుసుకొనేది.
వాయిదా తేది: 06-03-2026
(By Order of the Court)
ఇట్లు
కనిగిరి అబ్దుల్ ఫయాజ్.డి.
తేది: వాదితరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా

